CCPS An AIChE Technology Alliance
Center for Chemical Process Safety
www.aiche.org/ccps

Process Safety Beacon
http://www.aiche.org/CCPS/Publications/Beacon/index.aspx
Messages for Manufacturing Personnel

This issue sponsored by
ioMosaic®
Minimizing risk. Maximizing potential.®
www.iomosaic.com

# ప్రమాదపు హెచ్చరిక గుర్తులన్నీ ఒకచోటనే ఉన్నాయా?

మే 2019

ప్రక్కన గల రెండు ఫోటోలను ఒక ఎయిర్‌పోర్టులో తీసారు. ఆ డివైజ్ ఒక వ్యక్తిగత లిఫ్టు; దాని ద్వారా పనిచేసే సిబ్బందిని, ఎత్తైన ప్రదేశాలకు పనికి పంపుతారు. ఆ లిఫ్టు ప్లాట్ ఫారమ్‌పై 24 రకాల ప్రమాదపు హెచ్చరికలు తెలిపే లేబుల్స్ ఉన్నాయి. అందులో ఆపరేటర్ ఎన్ని చదవగలరని, మీరు అనుకుంటున్నారు? సందేహం లేదు అన్నీ ప్రమాద సంకేతాలు వాటి వాటి ఉపయోగాలు ఉన్నాయి. కానీ అన్ని సంకేతాలను ఒకే చోట నిక్షిప్తం చెయ్యడం, కొంత గందరగోళానికి దారి తీస్తుంది. అంతే కాకుండా దానిపై దృష్టిసారించడం మానేసే ప్రమాదం కూడా ఉన్నది.

సమాచారం అధికమైనట్లుగా మీరు భావిస్తున్నారా? అవును. ప్రోసెస్ పరిశ్రమలలో వార్నింగ్ గుర్తులు అధికంగా ఉంచినట్లయితే, వాటి ప్రక్కన నడిచేటప్పుడు కూడా నిర్లక్ష్యం చేసి చదవడం మానేసే ప్రమాదం ఉన్నది, లేదా మీ ప్రోసీజర్ కూడా జటిలంగా ఉన్నట్లయితే సిబ్బంది దానిని పట్టించుకోకుండా వదిలివేస్తారు.



## మీకు తెలుసా?

- ప్రమాదపు హెచ్చరిక బోర్డులు ప్రత్యేకమైన యంత్రాల వద్ద ఆ ప్రదేశములో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియచేయడానికై నెలకొల్పుతారు.
- ప్రమాదపు హెచ్చరిక బోర్డుల ద్వారా ఖచ్చితమైన భద్రతా నియమాలను ఎలా పాటించాలో లేదా ప్రోసెస్ పరిసరాలలో యంత్రాల భద్రత కరువవుతుందని జ్ఞాపకం చేస్తాయని ఉపయోగిస్తారు.
- ప్రమాదపు హెచ్చరిక బోర్డుల ద్వారా సిబ్బందికి వ్యక్తిగత రక్షణ కవచాలు ధరించాలని, మరియు ఇతర వృత్తి భద్రతా నియమాలను తెలుపుతారు. ఈ హెచ్చరికలు , పి.పి.ఇ.ల వినియోగం, ప్రోసీజర్‌ను అనుసరించాలనీ, వర్కు పర్మిట్ విధానాన్ని అవలంబించాలని తెలియచేస్తాయి.
- వార్నింగ్ గుర్తులన్నింటికీ, ప్రోసీజర్ విధానాలను ఒక్కచోటనే పొందుపరిస్తే, సిబ్బంది వాటిని గమనించకుండా, ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉన్నది.

## మీరు ఏమి చెయ్యాలి?

- ప్రోసెస్ పని ప్రదేశములోనికి ప్రవేశించే ముందే ఏదైనా యంత్రాన్ని ఆపరేట్ చేసే ముందుగానీ, అక్కడ చెయ్యవలసిన, చెయ్యకూడని పనులను గురించి చదవండి. అక్కడ నెలకొల్పిన హెచ్చరిక బోర్డులను చదవండి
- పి.పి.ఇ.ల యొక్క ప్రాముఖ్యతను, భద్రతా విషయాలను చదివి అర్థం చేసుకోండి. వాటి పాత్రను ఆపరేటింగ్ విధానాలను, నిర్వహణ విధానాలను వర్క్ పర్మిట్ నందు గుర్తెరగండి. అడిగిన / కావలసిన చర్యలు తీసుకోండి మీకు తెలియని యెడల సూపర్‌వైజర్ యొక్క సహాయాన్ని తీసుకోండి.
- ప్రమాద హెచ్చరిక లేదా ప్రోసీజర్‌ను తెలిపే గుర్తు అధికంగా ఉండి, గందరగోళాన్ని సృష్టించే విధంగా ఉంటే మీ సూపర్‌వైజర్‌కు తెలియచేయండి.
- హెచ్చరికలను తెలిపే గుర్తులన్నీ సరియైన స్థలంలో సరియైన నెంబరులో ఉన్నాయా గమనించండి? అవి సరిగ్గా గుర్తు చేస్తున్నాయా? ఏమైనా తప్పు సమాచారాన్ని తెలియచేస్తున్నాయా?
- హెచ్చరిక బోర్డులలో సమాచారాన్ని పొందుపరచడానికి మీ సలహాలు ఇవ్వండి. ఉదా:- ప్రక్కన ఫోటోలో 24 హెచ్చరికలు ఒకే చోట ఉన్నాయి. 24ను కుదించి, కొన్నింటిని కలిపి చూపగలిగితే, సరళంగా ఉంచబడి అన్ని గుర్తులూ అవసరమా పరిశీలించండి.
- మే, 2013 బీకాన్ గమనిస్తే కొన్ని అసంపూర్ణ గుర్తులు తెలుస్తాయి.

**ప్రమాదపు హెచ్చరిక బోర్డులు చాలా అవసరము – అవి ఖచ్చితమైన సంకేతాలను తెలియచెయ్యాలి!**

©AIChE 2018. All rights reserved. Reproduction for non-commercial, educational purposes is encouraged. However, reproduction for any commercial purpose without express written consent of AIChE is strictly prohibited. Contact us at ccps_beacon@aiche.org or 646-495-1371.

The Beacon is usually available in Afrikaans, Arabic, Catalan, Chinese, Czech, Danish, Dutch, English, Filipino, French, German, Greek, Gujarati, Hebrew, Hindi, Hungarian, Indonesian, Italian, Japanese, Korean, Malay, Marathi, Mongolian, Persian (Farsi), Polish, Portuguese, Romanian, Russian, Spanish, Swedish, Telugu, Thai, Turkish, Urdu, and Vietnamese.